# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

(UGC - AUTONOMOUS)

Report on

## Science Day Celebrations @ MITS

Organized by NSS Cell - MITS

28 February 2016






**Submitted by: Dr. K.V.V. Raaju, NSS Programme Officer & Asst. Professor, Dept. of Management Studies**

**National Science Day** is celebrated in India on 28 February each year to mark the discovery of the Raman Effect by Indian physics Sir Chandrasekhara Venkata Raman on 28 February 1928.

National Science Day is being celebrated every year to widely spread a message about the significance of scientific applications in the daily life of the people. To display all the activities, efforts and achievements in the field of science for human welfare and to discuss all the issues and implement new technologies for the development of the science. To give an opportunity to the scientific minded citizens in the country. To encourage the people as well as popularize the Science and Technology.

On that day all the students, staff and NSS volunteers assembled at college premises by 10'o clock. The opening remarks and introduction was proposed by Dr. K. V. V. Raaju. He told about the importance of the day and expressed that after the inventions only the development of science and development of India started, with that research Raman got Noble prize in 1930.

Dr. Sumit, Asst. Professor, Dept. of Physics explained about Raman's experiments which involved by the transmittance of Electro Magnetic waves. Dr Chandrakanth Sahoo, Asst. Professor, Dept. of Management Studies expressed that it is the base for all science researches. Dr Chandra Mohan, Asst. Professor, Dept. of Chemistry expressed that the experiments and research which have been conducting in the colleges, schools and universities should not be limited with the labs only, they should be useful to the society, people and nation.

**Paper Clips:**



**పెద్దమండ్యంలో...**

పెద్దమండ్యం: విజ్ఞానమేళాతో విద్యార్థులు విజ్ఞానాన్ని పొందుతారని పెద్దమండ్యం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్‌గౌస్ అన్నారు. పెద్దమండ్యం ఉన్నత పాఠశాలలో ఆదివారం సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం మాట్లాడుతూ పిల్లల్లో దాగిఉన్న మేధోసంపత్తిని ప్రయోగాల ద్వారా వెలికి తీయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డిరాజశేఖర, వైస్ ప్రిన్సిపాల్ ఆయూజ్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర రెడ్డి, ప్రభాకర, సోముశేఖరరెడ్డి, కమాల్ బాషా పాల్గొన్నారు.

మిట్స్‌లో సైన్స్‌డే

**సమాజ ప్రగతికి సైన్స్ కీలకం**

కురబలకోట: నూతన శకానికి, సమాజ ప్రగతికి సైన్స్ కీలకమని మండలంలోని అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమోహన్ పేర్కొన్నారు. ఆదివారం సైన్స్‌డేని పురస్కరించుకుని కళాశాలలో సర్ సీవీ రామన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాటి ఆదిమానవుడు రాతి పనిముట్లు నుంచి నేడు అంతరిక్షంలో అడుగుపెట్టే స్థాయికి ఎదగడానికి శాస్త్రీయ పరిశోధనలు, నూతన ఒరవడులే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజు, గౌస్‌మొదీన్, సాహూ, జిలానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 29 February 2016
epaper.sakshi.com/c/8857364

# మిట్స్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**మదనపల్లె అర్బన్:** అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సర్ సి.విరామన్‌కు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ రామన్ చేసిన పరిశోధనలను దృష్టిలో రామన్ ఎఫెక్ట్‌ను భారతదేశంలో పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజున సైన్స్ దినోత్సవంగా ప్రకటించారన్నారు. అనంతరం రాజు మాట్లాడుతూ మన దేశంలో అభివృద్ధి పథానికి నాంది ఈ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలేననీ, భావి భారత శాస్త్ర వేత్తలను తయారు చేయించడానికి మన రాష్ట్రంతో పాటూ దేశం కూడా సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంతో స్థాయిలో ఎదిగిందన్నారు.

Mon, 29 February 2016
epaper.prajasakti.com/c/8858295

# రామన్ సేవలు చిరస్మరణీయం

**కురబలకోట:** పరిశోధనా రంగాలు, సైన్స్ అభివృద్ధిలో సర్ సీవీ రామన్ చేసిన సేవలు చిరస్మరణీయమని డాక్టర్ రాజు పేర్కొన్నారు. అంగళ్లసమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ రామన్ చేసిన పరిశోధనలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని పరిశోధనా రంగాల్లో రాణించాలని సూచించారు.

# పరిశోధనలే దేశ ప్రతిష్ఠను నిలబెడతాయి

**కురబలకోట, న్యూస్‌టుడే:** భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచ దేశాల్లో నిలబెట్టగలిగేది పరిశోధనలేనని వక్తలు అభిప్రాయపడ్డారు మిట్స్‌లో ఆదివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం శాస్త్రవేత్త సర్ సి వి రామన్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూజలు చేసి ఉపాధ్యాయులు ఆయనకు నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆచార్యులు చంద్రమోహన్ మాట్లాడుతూ భారతీయ శాస్త్ర వేత్త సి వి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఫలితాన్ని మన దేశం ధ్రువీకరించిన రోజును పురస్కరించుకుని ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నట్లు చెప్పారు మానవ వనరులు పుష్కలంగా ఉన్న మనదేశంలో పరిశోధనలకు మరింత పదును పెట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో రాజు, అధ్యాపకులు డాక్టర్ గౌసమొహిద్దీన్, సాహూ, జిలానీబేగం తదితరులు పాల్గొన్నారు



సర్ సి.వి.రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇంజనీరింగ్ అధ్యాపకులు